# ప్రతీ రాత్రీ వసంత రాత్రి

-యం. ఉమామహేశ్వరరావు



''ఒరే రామం! నీకో గుడ్‌న్యూస్''

వీధిలోంచి ఇంట్లోకి వస్తూనే అన్నాడు శివరావు. అతని కళ్లు ఆనందంతో మెరుస్తున్నాయి.

ఆ గదిలో కూర్చుని తల్లితో ఏదో మాట్లాడుతున్న రామం ఒక్కసారి మాటలాపి తండ్రి వంక చూసాడు. ఎన్నడూలేనిది హుషారుగా వచ్చిన తండ్రిని చూస్తుంటే ఆశ్చర్యం వేసింది రామానికి.

''అలా చూస్తావేంరా? గుడ్‌న్యూస్ నీకేరా! ఏమిటో చెప్పు చూద్దాం?'' కొడుకువైపు చూస్తూ అన్నాడు శివరావు.

''బహుశా నాకు ప్రమోషన్ రాబోతున్నదని మా బాస్ శ్రీహరిగారు మీతో చెప్పి ఉంటారు. అంతేనా డాడీ'' అన్నాడు శ్రీరాం ఆనందంగా.

''నో... అదేంగాదురా!'' అన్నాడు శివరావు. భర్తలో ఎన్నడూ చూడని అటువంటి ఆనందం చూస్తున్న జగదంబకు ఆ సమయంలో భర్త విచిత్రంగా కన్పించసాగాడు.

వంటగదిలోంచి టీ కప్పులతో వచ్చింది స్నేహ. కొడుకునీ, కోడల్నీ మార్చి మార్చి చూసాడు శివరావు. ఆనక గొంతును సవరించుకున్నాడు.

''రామం! మీ ఆఫీసుకు దగ్గర్లోనే మా ఫ్రెండు సీతారాం వుంటున్నాడని చెప్పానుకదా. వాడికి హఠాత్తుగా విజయవాడ బదిలీ అయిందిట. నిన్ననే ఆ ఇల్లు ఖాళీ చేసేసి ఆ ఇల్లు నీకోసం అట్టేపెట్టాను. నువ్వూ కోడలూ అర్జంటుగా ఆ ఇంట్లో సెటిల్ అయిపోండి. ఆలస్యం అమృతం విషం అన్నారు. అదీ సంగతి'' అన్నాడు శివరావు ఎంతో ఉద్వేగంగా.

ఈసారి నివ్వెరపోయారంతా.

ప్రస్తుతం తామందరం కలిసి ఉంటున్న ఇల్లు చాలా చిన్నది. ఒక వరండా, వంటగది, బాత్, లేవెట్రీలు. అంతే. మొన్నటిదాకా అంటే రామానికి స్నేహతో పెళ్లయ్యేదాకా ఎలాగో సర్దుకున్నారు. కానీ ఆ కొత్త దంపతులకు ప్రయివసీ బొత్తిగా కుదరక చీటికీ మాటికీ కొడుకు ఇంట్లోవాళ్లమీద చిర్రుబుర్రుమంటుంటే పరిస్థితిని అర్థం చేసుకుని జగదంబ ఓరోజు భర్త శివరావుకు క్లాసు పెట్టింది.

''ఆ ఇంటికి అద్దె అదీ బాగా ఎక్కువ ఇచ్చుకోవాలేమో?'' నాన్చుతూ అడిగాడు రామం.

''ఎక్కువేంకాదు. ఆరొందలే. ఫరవాలేదు. ఇల్లు అన్ని సౌకర్యాలతో వుంటుంది'' అన్నాడు శివరావు. రామం ఏమాత్రం నోరు విప్పలేదు.

''కొన్నాళ్లపాటు మాకేం ఇవ్వనక్కర్లేదురా. కొత్త ఇంటికి కావాల్సిన ఫర్నిచర్ వగైరాలు కొనుక్కోండి. మా తంటాలు ఎలాగో మేం పడతాం కొన్నాళ్లపాటు'' అంది జగదంబ రామం వంక చూస్తూ.

ఇంత హఠాత్తుగా తండ్రి ఇల్లు చూడ్డం, మాట్లాడ్డం ఆ వెంటనే అందులో



అడల్ట్స్ ఓన్లీ!

సెటిలయిపొమ్మని చెప్పడం రామానికేం ఊహకు అందలేదు. అయినా తండ్రి మాటకు ఎప్పుడూ నో అనకపోవడంతో ఇప్పుడు కూడా నో అన్లేదు.

''అల్గాగే డాడీ! మారిపోతాం. నాకూ ఆఫీసు బాగా దగ్గరగా వుంటుంది. శ్రమ వుండదు. ఏమ్మా నీకూ ఇష్టమేకదా?'' అడిగాడు తల్లిని రామం.

క్షణంపాటు అమ్మె ఏమీ అన్లేదు. ఆమె కళ్ళల్లో సన్నగా జాలువారుతున్న కన్నీటి బిందువుల్ని గమనించాడా కొడుకు.




''మా అమ్మకా? నో నేన్నమ్మను. ఒక్కరోజు కూడా నన్ను చూడందే వుండలేదు మా అమ్మ. సెలవు రోజులయితే మరీను. ఎక్కడికీ పోకుండా ఇంట్లోనే వుండమంటూ నాకిష్టమైన పిండివంటలు చేసి పెడుతుంది. అటువంటిది ఈ ప్లానులో ఆవిడకీ వాటా ఉందంటే చచ్చినా నమ్మను'' స్థిరంగా పలికాడు రామం.

''సరే... ఆ విషయాలన్నీ రాత్రికి మాట్లాడుకుందాంగానీ ముందు ఇల్లు నీట్‌గా సర్దుకోవాలి. పదండి బాబూ'' అంది స్నేహ.

''మేం దూరంగా వెళ్ళిపోవడం లేదుకదమ్మా. ఈ ఊళ్ళోనే మా ఆఫీసుకు దగ్గర్లోనే వుంటాం. రోజూ వస్తుంటానుగదమ్మా'' అన్నాడు రామం తల్లి పడే బాధను అర్థం చేసుకుంటూ.

మౌనంగా తలూపింది జగదంబ.

''హమ్మయ్య! ఇక మీ అమ్మ కూడా సరేనంది కదా. సంతోషం'' ఆనందంగా పలికింది శివరావు గొంతు.

★★★

ఓ రెండ్రోజుల్లో కొత్త ఇంట్లోకి భార్యతోసహా మారిపోయాడు రామం. జగదంబ దగ్గరుండి ఇంటికి సున్నం వేయించడం, పాలు పొంగించడం వ్గైరాలన్నీ స్వయంగా జరిపించింది. ఆ మర్నాడు కొడుకునీ, కోడల్నీ విడిచి వస్తూ కోడలు చేతుల్ని పట్టుకుంది.

''స్నేహా! కొత్త దంపతులు. కొత్త కాపురం. ఎలా మసులుకుంటావో ఏమిటో? అబ్బాయి ఉదయం ఆఫీసుకెళితే సాయంత్రం వస్తాడు. ఈలోగా నీకు బోర్ అన్పిస్తే మా దగ్గరకు వస్తుండు'' అంటూ ఎన్నెన్నో జాగ్రత్తలు చెప్పింది జగదంబ.

అన్నింటికీ అలాగేనంటూ తలూపింది స్నేహ.

అత్తామామయ్యలు అక్కడనుంచి కదిలేదాకా ఊరుకుంది. ఆ దంపతులు కనుమరుగు కాగానే 'యాహూ' అంటూ ఒక్కసారి అరిచింది.

''ఏమిటోయ్! అంతలా ఆనందపడిపోతున్నావ్? కొంపదీసి ఇదంతా తమరి ప్లాను కాదుకదా?'' అన్నాడు రామం భార్యను దగ్గరకు తీసుకుంటూ.

స్నేహ చిరునవ్వుతో భర్త భుజాలమీద చేయి వేసింది.

''నాదంటే నా ఒక్కదానిదే కాదు మైడియర్ హజ్బెండ్‌గారూ! ఇందులో మీ అమ్మగారికీ షేరుంది'' అంది.

విస్మయంగా భార్యవంక చూసాడు రామం.

''అవునవును. సర్దుకోవాలి. నువ్వేమో మీ ఆడాళ్ళ సామ్రాజ్యమైన కిచెన్ వ్యవహారం చూడు. నేనేమో మన స్వర్గలోకాన్ని సౌందర్యంగా అలంకరిస్తాను'' అన్నాడు భార్య వంక చూసి కన్ను గీటుతూ.

''హతోస్మి! వచ్చి ఒక్క పూటయినా కాలేదు. అప్పుడే సర్దుబాట్లా?'' ఆశ్చర్యం నటిస్తూ అంది స్నేహ.

''ఏమిటనుకున్నావు మరి? నా రాణితో కలసి రోజూ స్వర్గలోక సౌకర్యాలను పంచుకోవాలంటే ఇదంతా తప్పదుకదా'' అంటూ మెల్లగా ఆమెను దగ్గరకు లాక్కుని ముద్దు పెట్టుకోబోయాడు.

''ఆగండి మహాశయా! ఆగండి. మీ కంగారు చూస్తే రాత్రి వరకూ ఆగేట్టు లేరు. నన్నొదిలెయ్యండిప్పుడు. మీ ఆవేశానికి పాపం ఈ చీర బలైపోతుంది. ముందు సర్దుకోవడాలు. ఆ వెనుకే అవన్నీను'' అంటూ వంటగదిని సర్దుకోవడం కోసం పరుగెత్తింది స్నేహ.

ఆనందంగా నిట్టూర్చాడు రామం.

★★★

రాత్రి పదిగంటలయింది. శివరావు భోజనం ముగించి పడక గదిలోకి వెళ్ళిపోయాడు. తనూ భోజనం కానిచ్చి వంటగది సర్దుకుని లైటార్పి మంచినీళ్ళ గ్లాసుతో పడగ్గదిలోకి వస్తూనే ఆశ్చర్యంతో నోటమాట రాక అలా నుంచుండిపోయింది జగదంబ.

ఆ గదిలో...

మంచం శోభనం నాటి తీరు గుర్తుకు తెస్తోంది. పక్కనిండా తెల్లగా సువాసనలు విరజిమ్ముతున్న మల్లెలు పరచి వున్నాయి. గదంతా గంధం వాసన, ఏదో ఖరీదైన పెర్‌ఫ్యూమ్ వాసన మిళితమై, శరీరానికి మనసుకు మత్తును కలిగిస్తున్నాయి.

మంచంమీద తెల్లటి పట్టుబట్టలతో, మరింతగా మెరిసిపోతూ యాభై వసంతాలు నిండిన శివరావు వెల్లకిలా పడుకుని పైకి చూస్తూ భార్య కోసం ఎదురు చూస్తున్నాడు.

అపరంజి బొమ్మలాగా మెల్లగా, అందంగా కొత్త వధువులాగా సిగ్గుతో నడుస్తూ మంచం చేరింది నలభై అయిదేళ్ళ జగదంబ. ఓ ప్రక్క ఎక్కడలేని సిగ్గు నిలువెల్లా ముంచుకొస్తుంటే దాన్ని దాచుకోవడానికి ప్రయత్నిస్తూ శివరావును సమీపించింది.

తనువంతా సిగ్గులతో పులకింతలతో నిండిపోగా సున్నితంగా మంచంమీద కూర్చుంది జగదంబ.

''ఇందుకా మీరింత శ్రమ పడింది'' ఆమె మెల్లగా అంది.

''అవును. అణచిపెట్టేకొద్దీ పెచ్చరిల్లే కోరికలు దాచుకోవడానికి నేను అశక్తుడనయ్యాను. ఏం వయస్సు మించిపోయింది మనకు? చిన్న వయస్సులోనే

A జోక్స్

**బరువు**

''రాజీ మూళ్ళా నేను నెల రోజులు ఎక్సర్‌సైజ్ చేసేసరికి నా బరువు ఐదు కిలోలు తగ్గిపోయింది'' చెప్పింది లలిత.

''నెల రోజులకు ఐదు కిలోలా? నాకు ఒక్క రోజులో డెబ్బై అయిదు కిలోల బరువు తగ్గిపోయింది..'' ఠీవిగా అంది రాజీ.

''మైగాడ్...ఎలా?''

''నిన్ననే మా ఆయనకి విడాకులిచ్చేశాను''

-గుత్తుల శ్రీనివాసరావు (దొంతికుర్రు)

★★

**ముద్దు**

''కవితా! నిన్ను మొదటి ముద్దు పెట్టుకోబోతున్నాను, నువ్వు కళ్ళు తిరిగి పడిపోతావేమో'' సందేహంగా అన్నాడు ప్రియుడు.

''నీకా భయమేం అవసరం లేదు, నేనెప్పుడు ముద్దు పెట్టుకున్నా అలా కళ్ళు తిరిగి పడలేదింత వరకూ'' తక్కువ చెప్పేసి నాలిక కరుచుకుంది ప్రియురాలు.

-పి.శ్రీనివాస వర్మ (మురువల్లి)







భార్యాభర్తలమయ్యాం. వెంటనే బిడ్డను ఇచ్చేవు. వాడిని పెంచి చదివించి ఉద్యోగస్తుడ్ని చేసాం. ఒకింటివాడిని చేసాం. ఇప్పుడు వాళ్లిద్దరూ వయసులో వున్నారు. వాళ్ల ఆవేశానికి వాళ్ల కోరికలకి మనం వెసులుబాటును కల్పించడం కోసం ఇన్నాళ్లుగా ఒకరికొకరు శారీరకంగా దూరమయ్యాం. ఇప్పుడు వాళ్లు వేరే వెళ్లారు. మనకు ప్రయివసీ వచ్చింది. అందుకే...'' అంటూ భార్య ముఖంలోకి ప్రేమగా చూసాడు శివరావు.

భర్తవంక అరమోడ్చిన కళ్లతో చూసింది జగదంబ.

''భగవంతుడా! ఇంతగా ప్రేమించే హృదయం, భార్యను అర్థం చేసుకునే భర్తను నాకిచ్చినందుకు నీకు శతకోటి నమస్కారాలు. ఎల్లకాలం ఈ ఆనందం ఇలాగే ఉండిపోనీ ప్రభూ''

ఆమె స్త్రీ మనస్సు వెన్నెలలా కరిగిపోతుందా సమయంలో.

మరు నిముషంలో ఉలిక్కిపడి తన్ను తాను చూసుకుంది. అంతవరకూ ఒంటినిండా కప్పివున్న చీర ఊడిపోయి మంచంమీద జారిపోయి వుంది. వేసుకున్న జాకెట్టు బొత్తాలు విప్పబడి వున్నాయి. ఆరోగ్యంగా, అందంగా వుండే పాలిండ్లు పైకి తొంగి చూస్తున్నాయి. వాటిపైన సుతారంగా తన రెండుచేతుల్ని వేసి వీణ మీటుతున్నట్లు మీటుతూ తనలో అమృతధారల్ని పొంగిస్తున్నాడు భర్త శివరావు.

వయసు పైబడినా బింకం ఏమాత్రం సడలిపోని భార్య అందాల్ని ట్యూబ్‌లైట్ వెలుగులో చాలాకాలం తరువాత తనివితీరా చూస్తూ మదనకేళీ కళారాధనకు సమాయత్తమైపోయాడు శివరావు.

తనలో పొంగిపొరలుతున్న అమృతధారల్ని భర్తకు నైవేద్యంగా సమర్పించుకుంటోంది జగదంబ.

**మంచం శోభనం నాటి తీరు గుర్తుకు తెస్తోంది. పక్కనిండా తెల్లగా సువాసనలు విరజిమ్ముతున్న మల్లెలు పరచి వున్నాయి. గదంతా గంధం వాసన, ఏదో ఖరీదైన సెంట్, ప్ర్ఫ్యూమ్ వాసన మిళితమై, శరీరానికి మనసుకు మత్తును కలిగిస్తున్నాయి. మంచం మీద తెల్లటి పట్టుబట్టలతో, మరింతగా మెరిసిపోతూ యాభై వసంతాలు నిండిన శివరావు వెల్లకిలా పడుకుని పైకి చూస్తూ భార్య కోసం ఎదురు చూస్తున్నాడు.**

★★★

హఠాత్తుగా కళ్లముందు ప్రత్యక్షమయిన ఆ జగన్మోహిని ఎవరా? అనుకుంటూ కళ్లు నులుముకుని మరీ చూసాడు రామం.

తన ఎదురుగా విద్యుల్లతలా స్నేహ. సృష్టిలోని అందాలన్నీ కలబోసి సృష్టించినట్లు వుందామె. ఆమె నగ్న సౌందర్యం ఆ గదినిండా వెలుగులు విరజిమ్ముతోంది.

విశాలమైన ఆమె జఘనం సౌందర్యంతో అలరారుతోంది. ఆమె వక్ష సంపదను చూసి కళ్లు చెదిరి కాస్త కిందకు చూస్తే అక్కడ పసిఫిక్ మహాసముద్రం కన్నా లోతైన నాభి. అక్కడ్నుంచి ఒకే పాలరాయి పరచినట్లుగా మేని సొంపు. కిందకు జారిపోతున్న అతని చూపులు సరిగ్గా అక్కడ ఆగిపోయాయి.

సమస్త చరాచర సృష్టికీ కేంద్ర బిందువు. సకల సంగీత స్వరాలు అలవోకగా పలికే మదన మనోహర సుందర తీరం. అక్కడి నుండి రెండువైపులా బలిసి దట్టంగా అరటిబోదెల్లాగా పెరిగిన తెల్లటి,తొడలు.

ఇక తనను తాను సంబాళించుకోలేక తమకంగా, ఆవేశంగా ఆమె మీదకు వాలిపోయాడు రామం.

ప్రకృతికీ, పురుషుడికీ సాగిన రతీ సంగ్రామం అది. దాదాపు ఓ ఇరవై నిముషాలపాటుగా ఆ గదిలో వెచ్చని నిట్టూర్పులు, ఆలింగన చుంబనాలు, అలసిన శరీరాలపై స్వేద బిందువులు తేలియాడుతుండగా ఇద్దరూ ఒకరినొకరు తృప్తిగా చూసుకుంటూ విడిపోయారు.

లేచి బట్టలు వేసుకుంటున్న భార్యను కన్నార్పకుండా చూసాడు రామం. అంతవరకూ లేని సిగ్గు ఒక్కసారిగా ముంచుకురాగా సిగ్గుల మొలకలా మారి ముడుచుకుపోయింది స్నేహ.

''ఇల్లు మార్పు విషయంలో మీ అమ్మగార్కి షేరుందన్నాను. అదేమిటో చెప్పమంటారా?'' మెల్లగా భర్త పక్కనే వాలిపోతూ అంది స్నేహ.

చెప్పమన్నట్లుగా తల ఊపాడు రామం.

''ఏంలేదు. మన పెళ్లయిన దగ్గర్నుంచి ఆ చిన్న ఇంటిలో మీ నాన్నగారికి, అమ్మగారికి ఏమాత్రం ప్రయివసీ లేదు. ఉన్న ఒక్క బెడ్‌రూమ్‌ను మనకిచ్చేసారు. పాపం వాళ్లకసలు ఏకాంతం దొరకలేదు. అటువంటి పరిస్థితుల్లో ఒకరోజు గదిలో మనం వున్నప్పుడు తలుపు దగ్గరగా చేరి మీ నాన్నగారు చూడ్డానికి ప్రయత్నిస్తుంటే అది మీ అమ్మగారు చూసారు. మామగార్ని చీవాట్లు వేసారు. పాపం ఆయన పరిస్థితికి జాలేసిందట కూడాను. ఆ వెంటనే మీ నాన్నగారితో మనకెలాగయినా ఇల్లు చూడమని చెప్పిందిట. అదీ సంగతి. ఇలాగయితే వాళ్లకీ, మనకీ స్వేచ్ఛగా వుంటుందని అత్తయ్యగారి ఆలోచన'' అంటూ చెప్పడం ఆపి రామం నుదుటిపైన సుతారంగా ఓ వెచ్చని ముద్దు పెట్టింది స్నేహ.

''ఔరా! మీ ఆడాళ్లు ఎంతకయినా తగుదురు'' నిట్టూర్చాడు రామం.

''మీ అమ్మగారిని కూడా అందులో కలిపేస్తారా?'' చిలిపిగా అంది.

''అమ్మ కూడా స్త్రీయేకదా. స్త్రీని ప్రకృతి అంటారు. అందుకే మొత్తం ప్రకృతినే అనాలనిపించింది'' అన్నాడు రామం.

అలాగా అంటూ కిలకిలారావాలు రువ్వుతూ మంచంపైన వాలిపోయింది స్నేహ కనులు మూసుకుంటూ. అదే అదనుగా మరోసారి భార్య పక్కకు చేరిపోయాడు రామం.

ఆ రాత్రి అలా మరోసారి..మరోసారి..

అప్పట్నుంచీ వాళ్లకు ప్రతి రాత్రీ ఓ వసంత రాత్రే అయింది.

★